# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి

6 వ అంతస్తు, చంద్రవిహార్ కాంప్లెక్స్,నాంపల్లి,హైదరాబాద్-500 001
ఫోన్ నెంబర్: 040-24602869/70/71/72

---

గౌరవనీయులైన, తేది: ___________

................................ గ్రామ సర్పంచ్,
................................ గ్రామ పంచాయతీ,
................................ మండలము,
................................ జిల్లా.

**విషయము:-** జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఏర్పాటు మరియు ఈ కమిటీకి గ్రామ సర్పంచ్ చైర్మన్/ చైర్ పర్సన్ గా వ్యవహరించుట.

**సమాచరం:-** జీవవైవిధ్య చట్టం-2002, జీవవైవిధ్య నియమ నిబంధనలు -2004 మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య నియమ నిబంధనలు, 2009, ఆం.ప్ర. ప్రభుత్వము, హైదరాబాద్-01.

<<<<>>>>

"జీవవైవిధ్య యాజమాన్య కమిటీ" అనగా ప్రతి గ్రామ జీవన అధికార పరిధిలోపు జీవవైవిధ్య సంరక్షణ,సుస్థిర వినియోగం,పత్రాలు సమకూర్చడం వంటి అంశాలను అభివృద్ధి పరిచే ఉద్దేశం కోసం **ఒక జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఏర్పాటు** చేయాలి. ఇందులో వనరుల ఉనికి ప్రదేశాలను పరిరక్షించడం.భూమిలో గల జీవజాతులు,పంటల రకాలు,పెంచుకొనిన పశువులు,జంతు జాతులు,సూక్ష్మ జీవరాశులు సంరక్షణ,జానపద రకాలు,జీవవైవిధ్యనికి సంబంధిచిన పరిజ్ఞానన్ని కాలక్రమంలో పొందపర్చడం వంటి విషయాలు చేరి ఉన్నాయి. '

**జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఏర్పాటు - నియమ నిబంధనలు:**

1. **గ్రామ సభ:** గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి ప్రజలందరి సమక్షంలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఏర్పాటు చేయలి.
2. **సభ్యుల ఎన్నిక:**జీవవైవిధ్య యాజమాన్య కమిటీలో మొత్తం ఏడుగురు (7) సభ్యులు ఉంటారు.
   ఈ ఏడుగురు(7) సభ్యులలో:-(i) **ఇద్దరూ(2) - మహిళలు**
   (ii) **ఒకరు (1) - షెడ్యూల్డ్ తరగతి (S.T)**
   (iii) **ఒకరు (1) - షెడ్యూల్డ్ కులము(S.C) నకు చెందినవారు**
   **తప్పనిసరిగా ఉండవలెను.**
3. **చైర్మన్/చైర్ పర్సన్ ఎన్నిక:** జీవవైవిధ్య యాజమాన్య కమిటీ మొత్తం ఏడుగురి (7) సభ్యులలో ఒక సభ్యుడిగా సర్పంచ్ ఉంటూ, జీవవైవిధ్య యాజమాన్య కమిటీకి పదవిరీత్యా చైర్మన్/చైర్ పర్సన్ గా వ్యవహరిస్తారు.

4. <u>గ్రామసభ తీర్మానము:</u> జీవవైవిధ్య యాజమాన్య కమిటీని గ్రామసభ తీర్మానము ద్వారా ఎన్నుకొని, వారి పేర్లను రిజిస్టర్ లలో నమోదు చేయవలెను మరియు గ్రామసభకి హాజరయిన ప్రజలందరి పేర్లను మరియు వారి సంతకాలను రిజిస్టర్ లలో నమోదు చేయవలెను.

5. <u>గ్రూప్ ఫోటో</u> :జీవవైవిధ్య యాజమాన్య కమిటీలో ఉన్న 7 గురి సభ్యులను ఒక గ్రూప్ ఫోటోగా తీసుకోవాలి. మరియు గ్రామసభకి హాజరయిన ప్రజలందరిని ఒక గ్రూప్ ఫోటోగా తీసుకోవాలి.

6. <u>పత్రికా ప్రకటన (న్యూస్ పేపర్స్ ):</u>మా గ్రామంలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీని ఏర్పాటు చేసామని,7 గురి సభ్యులతో దిగిన ఒక గ్రూప్ ఫోటోను మరియు 7 గురి సభ్యుల పేర్లను పత్రికలో ప్రకటన చేయవలెను.

7. <u>జీవవైవిధ్య యాజమాన్య కమిటీ దరఖాస్తు:</u>

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి,హైదరబాద్ కార్యాలయం నుండి పంపించిన దరఖాస్తులో 7 గురి సభ్యుల పేర్లు,వయస్సు,కులము,ఫోన్ నంబర్ మరియు మిగతా వివరాలను పూర్తిగా పొందపరచవలెను .

8. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి చిరునామాకి మీరు పంపించవలిసినవి:

a) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి - దరఖాస్తు,

b) గ్రామసభ తీర్మాన కాపీని (సర్పంచ్ సంతకం & స్టాంప్ తప్పనిసరిగా ఉండాలి)

c) 7 గురి సభ్యుల ఎన్నికల గుర్తింపు కార్డు లేదా రేషన్ కార్డు లేదా అధార్ కార్డు లేదా పాన్ కార్డు లలో ఒక దానిని, జిరాక్స్ కాపీని,

d) 7 గురి సభ్యుల గ్రూప్ ఫోటోను,

e) పత్రికా ప్రకటన (న్యూస్ పేపర్ క్లిప్పింగ్) కాపీని,

f) గ్రామసభకి హాజరయిన ప్రజలందరి ఒక గ్రూప్ ఫోటోను

పై (a - f) వాటిని జతచేసి ఈ క్రింది కార్యాలయ చిరునామాకి పంపగలరు.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి,**
**(ఆ.ప్ర. ప్రభుత్వము)**
**6వ అంతస్తు,చంద్రవిహార్ కాంప్లెక్స్,**
**M.J. రోడ్, నాంపల్లి,**
**హైదరాబాద్-500 001**

<u>సూచన:</u> జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఏర్పాటు చెయ్యడంలో ఏమైనా సందేహాలు ఉంటె ఈ క్రింది ఫోన్ నంబర్లలో సంప్రదించగలరు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి, కార్యాలయ ఫోన్ నంబర్లు:040-24602869, 040-24602870, 040-24602871, 040-24602872.

కృతజ్ఞతలతో......

ఇటు
9.1.2014.

మెంబర్ సెక్రటరీ,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి

# జీవవైవిధ్య యాజమాన్య కమిటీ దరఖాస్తు

గ్రామము పేరు...................................... మండలము పేరు......................................

జిల్లా పేరు.....................................

**జీవవైవిధ్య చట్టం-2002, ప్రకారం (ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య నియమ నిబంధనలు-2009, నియమం: 22 ప్రకారం)**

స్థానిక గ్రామపంచాయతి సర్పంచ్ .......................................... గ్రామము..............................................మండలము ................................................ జిల్లా .......................................... తేదిన జీవవైవిధ్య చట్టం-2002 లోగల విభాగం -(41) లోని ఉప విభాగం-(1 ) మరియు ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య నియమ నిబంధనలు-2009, నిబంధన-22వ ప్రకారము, జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఏర్పాటు చేయుటకు తీర్మానము చేయడమైనది.

**జీవవైవిధ్య యాజమాన్య కమిటీ సభ్యుల వివరములు:-**

| క్రమ.సంఖ్య | జీవవైవిధ్య యాజమాన్య కమిటీ (బి.యం.సి) సభ్యుల పేర్లు | హోదా | సంతకం |
|---|---|---|---|
| 1 | | ఛైర్మన్/ఛైర్ పర్సన్ | |
| 2 | | కార్యదర్శి | |
| 3 | | మహిళా సభ్యురాలు | |
| 4 | | మహిళా సభ్యురాలు | |
| 5 | | సభ్యుడు/ సభ్యురాలు | |
| 6 | | సభ్యుడు/ సభ్యురాలు | |
| 7 | | సభ్యుడు/ సభ్యురాలు | |

**సర్పంచ్ సంతకము మరియు స్టాంప్**

**జీవవైవిధ్య యాజమాన్య కమిటీ సభ్యుల పూర్తి వివరములు:-**

| క్రమ. సంఖ్య | సభ్యుల పేర్లు | తండ్రి పేరు | వయస్సు | కులము | వృత్తి | సంతకం |
|---|---|---|---|---|---|---|
| 01 | | | | | | |
| 02 | | | | | | |
| 03 | | | | | | |
| 04 | | | | | | |
| 05 | | | | | | |
| 06 | | | | | | |
| 07 | | | | | | |

**సూచన:-** ఏడుగురు(7) సభ్యులలో:- (i) ఇద్దరూ(2) - మహిళలు

(ii) ఒకరు (1) - షెడ్యూల్డ్ తరగతి (S.T)

(iii) ఒకరు (1) - షెడ్యూల్డ్ కులము(S.C) నకు

చెందినవారు తప్పనిసరిగా ఉండవలెను.

సర్పంచ్ సంతకము మరియు స్టాంప్